క్లుప్తంగా

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతారెడ్డి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ ఉమాదేవి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అంజయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల దరఖాస్తుకు నేడే ఆఖరు

పెద్దశంకరంపేట(మెదక్): పేట పట్టణ శివారులో నిర్మిస్తున్న డబుల్ డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం అర్హులైన వారిని కేటాయించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ చరణ్‌సింగ్ తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

12న గిరిజన సంక్షేమ గురుకుల ఎంట్రెన్స్ పరీక్ష

నర్సాపూర్: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కాలేజీలో చేరేందుకు ఈనెల 12న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కాలేజీ ప్రిన్సిపాల్ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను కాలేజీలో చేరేందుకు గురుకుల సంస్థ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. ఈనెల 12న ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం నుంచి ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష కొనసాగుతుందని చెప్పారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. పరీక్ష రాసే విద్యార్థులు గురుకులానికి ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

మహిళలకు ఉన్నత విద్య, ఉద్యోగాలు



కాలేజీలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

నర్సాపూర్: తమ కాలేజీలో మహిళలకు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంయ్‌దూబె చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుస్కరించుకొని కాలేజీలో గురువారం పలు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, పలువురు హెచ్‌ఓడీలు, కాలేజీ మేనేజర్ బాపిరాజు, అసిస్టెంట్ మేనేజర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఫైజాబాద్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గురువారం సీసీరోడ్డు పనులు ప్రారంభించామని సర్పంచ్ మనోహర, ఎంపీటీసీ మల్లమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు జైపాల్, రమేష్, పుణ్యమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో పంటలు భద్రం



పంటను పరిశీలిస్తున్న ఏఓ బాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు సరైన సస్యరక్షణ చర్యలు పాటిస్తే వరి పంటను కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని బండపోతుగల్, రహీంగూడ గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, సర్పంచ్ ఈస్తారి, నాయకులు మానిఖ్యం, సయ్యద్‌హుస్సేన్, షఫీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



తారీక్ అన్సారీని సన్మానిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు సాధిక్‌అలీ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తారీక్ అన్సారీని గురువారం కలిసి సన్మానించారు.

ప్రశ్నిస్తే పదవి తీసేస్తారా!

పాపన్నపేట మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చందన



మాట్లాడుతున్న ఎంపీపీ

పాపన్నపేట(మెదక్): నిధులు లేనిదే సర్పంచ్‌లు పనులెలా చేస్తారని ప్రశ్నిస్తే.. పదవులు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఎంపీపీ చందన అన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ చందన అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గతంలో బిల్లులు రానిదే పనులెలా చేయాలంటూ సర్పంచ్‌లు ప్రశ్నించారు. దీంతో ఇదే విషయాన్ని పెద్దల ముందుకు నేను తీసుకెళ్తే .. ఉంటే ఉండండి లేకుంటే వెళ్లండంటూ ఉన్నత అధికారులు అసహనం వ్యక్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయాన నా వెంట పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఉన్నా.. ఎం మాట్లాడలేదని వాపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో సర్పంచ్‌లు పనులు చేసి, బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, పాపన్నపేట సర్పంచ్ గురుమూర్తిగౌడ్, రామతీర్థం సర్పంచ్ ఆంటోని, ఆరెపల్లి సర్పంచ్ శ్రీనాథ్, డాక్యా తండా సర్పంచ్ హీరాలాల్, ఎల్లాపూర్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిధులు లేక పనులు చేయకుంటే, ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. మండలంలో కరెంట్ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదని సర్పంచ్‌లు వాపోయారు. ఎవరు ఎల్ సీలు తీసుకుంటున్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. గురుమూర్తిగౌడ్ మాట్లాడుతూ.. పాపన్నపేటలో ఇనుప కరెంట్ స్తంభాలు వృథాగా పడి ఉన్నా, పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేసినప్పుడు, బీమా పత్రంలో అధికారులు కనీసం వారి నామినీ పేరు కూడా నమోదు చేయలేదని, దీంతో ప్రమాదవశాత్తు చనిపోయిన మత్స్యకారులకు ఏళ్లు గడుస్తున్నా, బీమా డబ్బులు రావడం లేదని ఎల్లాపూర్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పాపన్నపేట ఎంపీటీసీ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర చారి, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కుబేరుడు, కోఆప్షన్ సభ్యులు గౌస్, సర్పంచ్‌లు ప్రమీల, వెంకట్‌రాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులంటే ఇంత నిర్లక్ష్యమా?

కౌన్సిలర్ రుక్మిణి



మాట్లాడుతున్న కౌన్సిలర్ రుక్మిణి

మెదక్ మున్సిపాలిటీ: ప్రజాసమస్యలపై ఎన్నిసార్లు ఫోన్‌చేసినా.. మున్సిపల్ డీఈ మహేశ్ స్పందించకుండా నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం సరికాదని 29 వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణికృష్ణ ప్రశ్నించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన చాంబర్‌లో కౌన్సిలర్ డీఈని నిలదీశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అధికారులు మహిళలను చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 3 నెలల నుంచి డీఈ మహేశ్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా.. ఫోన్ లిఫ్ట్ చెయ్యకుండా స్పందించడం లేదని వాపోయారు. మూడు నెలల నుంచి వార్డులో రోడ్డు పనులు ఆపేశారని ఆఫీసుకు వచ్చి చెప్పినా సిబ్బంది దిని పంపుతామంటున్నారు. కానీ ఇప్పటి వరకు సమస్య పరిష్కరించడం లేదన్నారు. భగీరథ నీళ్ల సరఫరా సరిగ్గా రావడంలేదని పలుమార్లు డీఈకి చెప్పామని, పనులు విషయంలో ఎన్నిసార్లు చెప్పినా డీఈ పట్టించుకోవడం లేదని తెలిపారు. కౌన్సిల్ సమావేశానికి కూడా ఆయన రావడం లేదన్నారు.

ప్రతీ మొక్కను కాపాడాలి



మొక్కలు పరిశీలిస్తున్న అధికారులు

నర్సాపూర్ రూరల్: జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రతీ మొక్కను కాపాడాలని ఉపాధి హామీ సిబ్బందికి డీఆర్‌డీఏ ప్లాంటేషన్ మేనేజర్ శ్రావణ్ సూచించారు. గురువారం మండలంలోని పెద్దచింతకుంట నుంచి రెడ్డిపల్లి వరకు ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరితహారంలో భాగంగా నర్సాపూర్ నుంచి మెదక్ వరకు ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారని అన్నారు. మొక్కల స్థానంలో ఏదైనా ఒకచోట మొక్కలు ఎండిపోతే కొత్త మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దచింతకుంట సర్పంచ్ శివకుమార్, ఉపాధిహామీ ఈసీ ముజీబ్, టీఏలు దీపిక, మురళి, పంచాయతీ కార్యదర్శి శాహెన్ సుల్తానా పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కును అందిస్తున్న జెడ్పీటీసీ విజయ్‌కుమార్



నర్సాపూర్: చెక్కు అందిస్తున్న సునీతారెడ్డి

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో గురువారం ఎమ్మెల్సీ, రాజకీయ కార్యదర్శి శేరి సుభాష్‌రెడ్డి ద్వారా జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ నర్సింహారెడ్డి అందజేశారు. ఈ మేరకు చల్మెడ గ్రామానికి ఆలకుంట రాజలింగంకు రూ. 57 వేలు, ఎక్కలదేవి కుంటయ్యకు రూ. 30 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: పట్టణంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమోద్దీన్, పార్టీ నాయకులు శేఖర్, లలిత, సుధాకర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, సూరారంనర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలువురికి జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా గురువారం ఆర్థిక సాయం చేశారు. శివ్వంపేట గ్రామానికి చెందిన నారాయణ అనారోగ్య పరిస్థితులు తెలుసుకుని చికిత్సకోసం రూ. 5 వేలు అందచేశారు. దీంతోపాటు నానుతండాకు చెందిన గూగ్లోత్ దువ్యక్యకు రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు లక్ష్మీనారాయణ, ఖదీర్, అర్జున్, ఆనంద్, ఆంజనేయులు, రజాక్, సురేష్, మోహన్‌నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ గంగమ్మ దేవాలయానికి గురువారం బోనాలను ఊరేగించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల నృత్యాలు అందరిని అలరించాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుప్రజాభాస్కర్, మత్స్యకార్మికుల సంఘ నాయకులు సాయిలు, దుర్గయ్య, అంజయ్య ఉన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని అగ్రహారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ రూ. 50 వేల విలువైన టీవీ, సౌండ్ సిస్టమ్‌ను గురువారం ఎంఈఓ యాదగిరి చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు, సర్పంచ్ యాదవరావు, హెచ్‌ఎం శివకుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మండల ఆర్‌ఐగా ఫైజల్ బాధ్యతలు**

నర్సాపూర్: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఫైజల్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మనోహరాబాద్ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

◆ **చెన్న కేశవరెడ్డిని గెలిపించండి**

తూప్రాన్: శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ తరపున పోటీ చేస్తున్న చెన్న కేశవరెడ్డికి మద్ధతుగా మండలంలోని బ్రాహ్మణపల్లి, తూప్రాన్, ఇస్లాంపూర్, వెంకటాయపల్లి, ఘనపూర్, అల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆ సంఘం ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. చెన్న కేశవరెడ్డికి వేసి గెలిపించాలని మెదక్ జిల్లా అధ్యక్షు డ ు శ్రీనివాస్ కోరారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, రామాయంపేట, చిలిప్‌చెడ్ మండలాల అధ్యక్షులు మరుపల్లి నర్సాగౌడ్, రాఘవేందర్, రామాయంపేట మండల అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, శివకుమార్, శ్రీనివాస్‌రావు, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపాల్‌రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

◆ **దైవారాధన ముక్తికి మార్గం**

పాపన్నపేట(మెదక్): దైవారాధన ముక్తికి మార్గమని రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి తెలిపారు. గురువారం మండలంలోని నాగ్సాన్‌పల్లి సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్సి నర్సింలు, ఇంద్రసేనరెడ్డి, యాబన్న, శ్యామ్‌సుందర్ తదితరులున్నారు.

◆ **విద్యార్థులు కష్టపడి చదవాలి**

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ విద్యార్థి బాగా కష్టపడి చదివి లక్ష్యాలను చేరాలని తహసీల్దార్ చరణ్ అన్నారు. గురువారం స్థానిక మోడల్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

◆ **అల్లాదుర్గం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా సయ్యద్**

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గ మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఎంపీఓ సయ్యద్ గురువారం బాధ్యతలు చేపట్టారు.

◆ **భవన నిర్మాణాలకు నిధులు మంజూరు**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ, కమ్యూనిటీ భవన నిర్మాణాలకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సీడీపీ నిధుల ద్వారా రూ. 40 లక్షలు మంజూరు చేసినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు తెలిపారు. మిర్జాపల్లి, కొర్విపల్లి, చందాపూర్ గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస మల్లేశం, సాయిలు, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, లక్ష్మణ్, సిద్ధిరాములు, సూరారం గ్రామ పద్మశాలి సంఘం నాయకులు, అంబాజీపేట గ్రామ పద్మశాలి సంఘం నాయకులున్నారు.

◆ **ఆరోగ్య భద్రతా వారోత్సవాలపై అవగాహన**



రామాయంపేట(మెదక్): మండలంలోని కోనాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని సోలార్ ప్లాంట్ ఇంజనీర్లు అగ్నిప్రమాదాలు, విద్యుత్ పరంగా, ఆరోగ్య భద్రత విషయమై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, ప్లాంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

◆ **బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం**

నర్సాపూర్: నియోజకవర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయపల్లిగోపి అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు ఆలోచించాలన్నారు. ఆత్మగౌరవం చంపుకొని ఉద్యమకారులను విస్మరిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీలో ఉండొద్దని, తమ పార్టీలోకి రావాలని ఆయన కోరారు.

◆ **కంటి వెలుగు శిబిరం ప్రారంభం**



రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో గురువారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ బెజవాడ నాగరాజు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, సుందర్ సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు పుట్టి యాదగిరి, దేవుని రాజు, మల్యాల కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యాదగిరి, మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

◆ **అభివృద్ధి పనుల పరిశీలన**



నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన ఊరు - మనబడి పనులను క్వాలిటీ కంట్రోల్ టీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు చల్మెడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని, పాఠశాల పరిసరాలను డీఈ, ఏఈ తిరుమలేశ్ సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి, హెచ్‌ఎం, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



దేవతావిగ్రహాలకు అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దంపతులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో ఆంజనేయస్వామి, పోచమ్మ, ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యాక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం రెండోరోజు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు ఆలయ అర్చకుడు కొలాచల రాజేశ్వర శర్మ, వేతపండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. దేవతామూర్తుల విగ్రహాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు పంచామృత అభిషేకం చేశారు. హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా 80 కలషాలతో దేవతామూర్తుల విగ్రహాలకు భక్తులు అభిషేకాలు చేశారు. స్థాపిత దేవత మంటప పూజ, మూల మంత్ర జపానుష్టనములు, మూలమంత్రహావనం, ధాన్యధివాసం, పుష్పాధివాసం, హిరణ్యధివాసం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు పైడి శ్రీధర్‌గుప్తా, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మానర్సింహరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, ఎంపీటీసీ మంజుల శివాంజనేయులు, సత్యనారాయణ, దుర్గారెడ్డి, పిస్కె శెట్టయ్య, దుర్గాగౌడ్, మోతిలాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

వెల్దుర్తి(తూప్రాన్): విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం కనబరిచి, రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎంఈఓ యాదగిరి అన్నారు. వెల్దుర్తి కేజీబీవీ పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం వంటి కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి , ఎస్‌ఓ ఫాతిమా, పీఈటీ కమల, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



తూప్రాన్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు



శివ్వంపేట(నర్సాపూర్): ర్యాలీ నిర్వహిస్తున్న ట్రైనీ ఐఏఎస్ అధికారులు

తూప్రాన్: పట్టణ పురపాలక పరిధిలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, అకౌంట్స్ మేనేజర్ ప్రవీణ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది సంధ్యారాణి, సునీత, పద్మావతి, జ్యోతి, ఫౌండేషన్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ఎదుల్లాపూర్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి ట్రైనీ ఐఏఎస్ అధికారులు మహిళలను సన్మానించారు. సర్పంచ్ కీర్తనహనుమంతరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన



అదనపు తరగతి గదులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలో ఎండీఎఫ్ నిధులతో నిర్మిస్తున్న పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులను మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు పరిశీలించారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాలలో అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. పనులను వెంటనే పూర్తి చేయాలని కంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.52 లక్షల నిధులతో పాఠశాల అదనపు గది నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విశ్వనాథం, ఎస్‌ఎంసీ చైర్మన్ అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న వెల్మకన్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో తెలుగు సంవత్సరాది ఉగాది పండగ సందర్భంగా గ్రామంలోని శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని గురువారం గ్రామస్తులు ఆహ్వానించారు. సర్పంచ్ కాజీపేట రాజేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈనెల 22 నుంచి 25 వరకు శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో తునికి నల్లపోచమ్మదేవి ఆలయ కమిటీ ధర్మకర్త రవిసాగర్, వార్డుసభ్యులు రమేశ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, వెంకటయ్య, నారాయణ, బాలింగం పాల్గొన్నారు.

నేటి నుంచి నల్లపోచమ్మ ఉత్సవాలు ప్రారంభం



తునికిలోని నల్లపోచమ్మదేవి ఆలయం

కౌడిపల్లి(నర్సాపూర్): వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం. భక్తుల కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి. మండలంలోని తునికి గ్రామంలోని శ్రీనల్లపోచమ్మ దేవి ఆలయం. ప్రతీ సంవత్సరం హోలీ పండగ తర్వాత నాలుగు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం నుంచి ఉత్సవాలకు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. 10న ధ్వజారోహణం, 11న అగ్నిగుండాలు, బోనాలు, 12న బండ్ల ఊరేగింపు, 13న పాచిబండ్ల ప్రదర్శన నిర్వహించనున్నారు.

ఘనంగా నిర్వహించేందుకు కృషి



తునికి నల్లపోచమ్మదేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులను, ప్రముఖులకు ఆహ్వానించాం.

– గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్

ఏర్పాట్లు పూర్తి చేశాం



జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం . నీటి వసతి కోసం రెండు ట్యాంక్‌లు ఉండగా, మరో ఆరు ట్యాంకర్ల ద్వారా నీటి సౌకర్యం కల్పించాం.

– మోహన్‌రెడ్డి, ఈఓ

బాలల సంరక్షణ కమిటీ ఎన్నిక



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని రామాయపల్లి గ్రామంలో సర్పంచ్ పార్వతీ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాలలను పనికి పంపొద్దని, వారిని చదివించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, ఉపాధ్యాయుడు ముజాఫర్, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ఏఎన్‌ఎం వినోద, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.